సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ మార్గ్ ఎస్.బి., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

---

ఏప్రిల్ 29, 2020

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (ఏఏసిఎస్), సెక్షన్ 35 ఎ క్రింద నిర్దేశాలు – ది నీడ్స్ ఆఫ్ లైఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర.**

ది నీడ్స్ ఆఫ్ లైఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర అక్టోబర్ 26, 2018 తేదీ నాటి ఆదేశం DCBS/CO.BSD-I/D-3/12.22.163/2018-19 ద్వారా, అక్టోబర్ 29, 2018 తేదీ పనివేళల ముగింపు నుండి ఆరు మాసాలపాటు సమీక్షకు లోబడి ఆర్‌బీఐ నిర్దేశాల క్రింద ఉంచబడింది. ఈ నిర్దేశాల వర్తింపు క్రితం పర్యాయం అక్టోబర్ 16, 2019 తేదీ నాటి ఆదేశం DCBR.CO.AID/No.D-31/12.22.160/2019-20 ద్వారా, ఏప్రిల్ 29, 2020 తేదీ వరకు సమీక్షకు లోబడి పొడిగించబడినది.

2. జనావళి సమాచారం నిమిత్తం తెలియజేయడం ఏమిటంటే - భారతీయ రిజర్వు బ్యాంకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35 ఎ (1) ప్రకారం తమకు సంక్రమించిన అధికారాలతో పైన పేర్కొన్న బ్యాంక్ కు అక్టోబర్ 26, 2018 తేదీన జారీచేసిన డైరెక్టివ్ నం. DCBS.CO.BSD-I/D-3/12.22.163/2018-19 చెల్లుబాటు, ఏప్రిల్ 29, 2020 వరకు పొడిగింపబడి, మరో ఆరు మాసాలబాటు ఏప్రిల్ 30, 2020 నుండి అక్టోబర్ 31, 2020 వరకు వర్తింపు కొనసాగుతుందని, సమీక్షకు లోబడి ఏప్రిల్ 24, 2020 తేదీ డైరెక్టివ్ DOR.CO.AID No.D-76/12.22.160/2019-20 ద్వారా ఇందుమూలంగా నిర్దేశించారు.

3. పైన ఉటంకించిన ఆదేశం లోని అన్ని ఇతర షరతులలో ఎటువంటిమార్పు లేదు. ఏప్రిల్ 24, 2020 తేదీ నాటి పొడిగింపు ఆదేశం నం. DOR.CO.AID/No.D-76/ 12.22.160/2019-20 నకలు ప్రజల పరిశీలనార్థం బ్యాంక్ ప్రాంగణంలో ప్రదర్శించబడింది.

4. భారతీయ రిజర్వు బ్యాంకు చే పైన పేర్కొన్న ఆదేశం పొడిగింపు మరియు / లేదా సవరణ ను, బ్యాంక్ యొక్క ఆర్థిక పరిస్థితి చెప్పుకోదగిన విధంగా మెరుగుపడిందని భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తి చెందిందనిగా అన్యథా పరిగణించరాదు.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/2286**